TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు     తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్   సంపుటి :01   సంచిక : 144   శుక్రవారం 17-01-2025   పేజీలు :06   వేల : 05/-

## నేటి నుంచి ముఖ్యమంత్రి విదేశీ పర్యటన

- సింగపూర్ లో 3 రోజులు
- దావోస్ లో 3 రోజులు
- వరల్డ్ ఎకనమిక్ ఫోరం వార్షిక సదస్సు
- భారీ పెట్టుబడుల లక్ష్యంగా పర్యటన
- క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఫ్యూచర్ సిటీ పై ఫోకస్



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 16 :** ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బృందం గురువారం రాత్రి విదేశీ పర్యటనకు బయల్దేరుతుంది. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి వెంట ఈ పర్యటనలో ఉంటారు. ఢిల్లీ నుంచి గురువారం రాత్రి 10 గంటలకు బయల్దేరనున్న ముఖ్యమంత్రి ముందుగా సింగపూర్ కు చేరుకుంటారు. 17, 18, 19 తేదీల్లో సింగపూర్ లో మూడు రోజులు పర్యటిస్తారు. రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీల ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతారు. ఈ సందర్భంగా ప్రపంచంలో పేరొందిన సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ని సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి ఆ యూనివర్సిటీ ఎంచుకున్న కోర్సులు, అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేస్తారు. రాష్ట్రంలో  కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకారం అందించేందుకు సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకుంటారు. సింగపూర్ లో రివర్ ఫ్రంట్ ను సందర్శిస్తారు. ప్రపంచ స్థాయిలో మూసీ పునరుజ్జీవనం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నందున అక్కడి రివర్ ఫ్రంట్ ఏరియా అభివృద్ధి చేసిన తీరుతెన్నులను పరిశీలిస్తారు. సింగపూర్ పర్యటన అనంతరం ముఖ్యమంత్రి బృందం 20వ తేదీ ఉదయం దావోస్ కు చేరుకుంటుంది. 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సు 2025లో పాల్గొంటారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా భావిస్తోంది. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈ సారి అంతకు మించిన పెట్టుబడుల లక్ష్యంగా తమ పర్యటన కొనసాగుతుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఇటీవలే అధికారులతో సమీక్షలో వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది. ఐటీ, ఏఐ, ఫార్మా, మాన్యుఫాక్చరింగ్ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలతో పాటు ఇటీవల ప్రకటించిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ) పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, వరల్డ్ క్లాస్ సిటీగా గ్రేటర్ సిటిలో ఎలివేటేడ్ కారిడార్లు, రేడియల్ రోడ్లు, మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులు దేశవ్యాప్తంగా అందరినీ ఆకర్షిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి ఏడాదిలో చేపట్టిన విదేశీ పర్యటనలన్నీ విజయవంతమయ్యాయి.  గత ఏడాది దావోస్ పర్యటనతో పాటు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. దేశంలో అద్భుతమైన ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న తెలంగాణకు భారీగా పెట్టుబడులు సమీకరించే లక్ష్యంతో సీఎం నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం ఈ విదేశీ పర్యటనకు బయల్దేరుతోంది.

## పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టుకు వెళ్ళిన బీఆర్ఎస్ పార్టీ



**న్యూ ఢిల్లీ జనవరి 16 :** తెలంగాణలో పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ పార్టీ దేశ అత్యున్నత ధర్మాసనం సుప్రీంకోర్టుకు వెళ్లింది.పార్టీ మారిన  ఎంఎల్ఎలపై అనర్హత వేటు వేయాలని న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపులపై రెండు పిటిషన్లు దాఖలు చేశారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలె యాదయ్య, సంజయ్ కుమర్, కృష్ణమోహన్, మహిపాల్‌రెడ్డి, ప్రకాష్‌గౌడ్, అరికెపూడి గాంధీపై కోర్టులో బిఆర్ఎస్ రిట్ పిటిషన్ వేయగా..దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిపై ఎస్ఎల్పీ పిటిషన్ దాఖలు చేసింది. పార్టీ ఫిరాయింపులపై ప్రస్తుతం ఢిల్లీలో మాజీ మంత్రి హరీష్‌రావు, లాయర్లతో చర్చిస్తున్నట్లు సమాచారం.

## టీ పీ సీ సీ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ లాల్ మృతి



అంత్యక్రియల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఎమ్మెల్యే రాజా సింగ్, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ప్రేమ్ లాల్ లోధి బుధవారం రాత్రి మృతి చెందగా... గురువారం హైదరాబాద్ లోని ధూల్ పేట స్మశాన వాటికలో అంత్యక్రియలు పూర్తయ్యాయి.ప్రేమ్ లాల్ భౌతిక కాయంపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఉంచి ధూల్ పేటలోని ఆయన నివాసంలో నివాళులు అర్పించిన అనంతరం జరిగిన అంతిమ యాత్రలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్, మాజీ మంత్రి సంభానీ చంద్రశేఖర్, టీ పీ సీ సీ ప్రధాన కార్యదర్శి కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి, ప్రొఫెషనల్ కాంగ్రెస్ రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ జీ. ఆదిత్యా రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి విఘ్నేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేవెళ్ల జనార్ధన్ రెడ్డి, కాంగ్రెస్ ప్రోటోకాల్ విభాగం కార్యదర్శి తివారీ, తదితరులు పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.కాంగ్రెస్ పార్టీ కోసం ప్రేమ్ లాల్ చేసిన సేవలను చిన్నారెడ్డి కొనియాడారు. తుది శ్వాస విడిచే వరకు ప్రేమ్ లాల్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగారని, తాను నమ్మిన సిద్ధాంతాల కోసం చివరి వరకు ప్రేమ్ లాల్ పరితపించారని చిన్నారెడ్డి పేర్కొన్నారు.ప్రేమ్ లాల్ కుటుంబ సభ్యులకు చిన్నారెడ్డి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పాల్గొన్న నాయకులు భరోసా ఇచ్చారు.

## తెలంగాణ కల సాకారంలో జైపాల్ రెడ్డి పాత్ర చిరస్మరణీయం





**ఢిల్లీ (మన వెలుగు) జనవరి 16 :** ప్రత్యేక తెలంగాణ కల సాకారంలో కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి పాత్ర చిరస్మరణీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ సూదిని జైపాల్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో సాధారణ పల్లె నుంచి ఢిల్లీ దాకా సాగిన ఆయన ప్రస్థానంలో నైతిక విలువలకు కట్టుబడ్డారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో, పార్లమెంట్ ఉభయ సభల్లో బలమైన గళం వినిపించారని సీఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, బెల్లంపల్లి, పరిగి ఎంఎల్ఏలు గడ్డం వినోద్, రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాయకులు రోహిన్ రెడ్డి, విద్యాసాగర్ పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసి అమెరికా బోనాల ఉత్సవాలకు ఆహ్వానించిన నైటా

### - నైటా నూతన అధ్యక్షురాలిగా ఎంపికైన వాణి ఏనుగును అభినందించిన మంత్రి



న్యూయార్క్ తెలంగాణ తెలుగు సంఘం (నైటా) కొత్త అధ్యక్షురాలిగా ఎంపికైన వాణి ఏనుగును పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అభినందించారు. అమెరికా ప్రధాన నగరమైన న్యూయార్క్ లో తెలుగువారికి ఓ సంఘం ఏర్పాటు చేయటంతో పాటు, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను కొనసాగించేందుకు నైటా చేస్తున్న కృషిని మంత్రి సీతక్క అభినందించారు. హైదరాబాద్ లో మంత్రి నివాసంలో జరిగిన కార్యక్రమంలో నైటా కొత్త కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. మహిళా శక్తికి ఆదర్శంగా నిలిచి, నైటా సేవలను మరింత విస్తృత పరచాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. వాణి ఏనుగుతో పాటు కుటుంబ సభ్యులను సన్మానించారు. రానున్న జూన్ లో నైటా తరపున న్యూయార్క్ లో జరిగే బోనాల ఉత్సవాలకు ముఖ్యఅతిధిగా హాజరుకావాలని మంత్రిని నైటా కార్యవర్గం ఆహ్వానించింది. ఇందుకు మంత్రి సీతక్క సుముఖత వ్యక్తం చేశారు. ( ఫోటోలు: నైటా కొత్త అధ్యక్షురాలు వాణి ఏనుగును అభినందించిన మంత్రి సీతక్క, నైటా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ లక్ష్మణ్ ఏనుగు, కుటుంబ సభ్యులు.)

## ఈడీ విచారణకు హాజరైన కేటీఆర్

### - బీఆర్ఎస్ నేతలు, పోలీసుల మధ్య తోపులాట

### - బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 16 :** బషీర్‌బాగ్ ఈడీ కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్   ఈడీ విచారణకు హాజరైన నేపథ్యంలో ఈడీ ఆఫీస్‌కు  భారీ ఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చేరుకున్నారు. దీంతో బీఆర్ఎస్ నేతలు, పోలీసుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. కాగా, ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈడీ విచారణకు హాజరయ్యారు. గచ్చిబౌలిలోని తన నివాసం నుంచి ఉదయం 10 గంటలకు బయల్దేరిన కేటీఆర్.. బషీర్‌బాగ్‌లోని ఈడీ ఆఫీస్‌కు చేరుకున్నారు.ఈ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా, ఈ నెల 7న విచారణకు కేటీఆర్ హాజరవాల్సి ఉన్నది. అయితే ఏసీబీ కేసును కొట్టివేయాలని దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పును రిజర్వు చేసిన నేపథ్యంలో.. తీర్పు వచ్చేవరకు అవకాశం ఇవ్వాలని కోరారు. దీంతో 16న విచారణకు రావాలంటూ ఈడీ అధికారులు కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన విచారణకు హాజరయ్యారు.అంతకుముందు.. ఫార్ములా-ఈ కార్ రేస్‌ను తెలంగాణకు తీసుకువచ్చి ప్రపంచపటంలో హైదరాబాద్ నగరాన్ని నిలపడం మంత్రిగా తాను తీసుకున్న గొప్ప నిర్ణయాల్లో ఒకటిగా నిలుస్తుందంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. 'ఫార్ములా రేసు సందర్భంగా అంతర్జాతీయ రేసర్లు, ఈ-మొబిలిటీ రంగానికి చెందిన ప్రముఖులు హైదరాబాద్ నగరాన్ని ప్రశంసలతో ముంచెత్తారు. ఎన్ని రకాల చిల్లర కేసులు, బురదజల్లే కార్యక్రమాలు, రాజకీయ వేధింపులకు పాల్పడినా ఈ రేసు ద్వారా సాధించిన విజయాలను తగ్గించలేవు. మంత్రిగా ఉన్నా లేకున్నా బ్రాండ్ హైదరాబాద్‌ను పెంపొందించడమే ఎల్లవేళలా ముఖ్యమైన అంశంగా నేను

2లో

మన వెలుగు
TEL:T/TG/2024/0814
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# ఈడీ విచారణకు హాజరైన కేటీఆర్

భావిస్తాను. ఫార్ములా-ఈ రేసు హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ క్రీడా పటంలో నిలిపింది. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విజన్, నిబద్ధత, హైదరాబాద్ నగరం అంటే అమితమైన ప్రేమ ఉండాలి. అందుకే ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నా..రాష్ట్ర ప్రభుత్వం పంపిన రూ.46 కోట్లు ఫార్ములా-ఈ సంస్థకు అత్యంత పారదర్శకంగా బదిలీ చేయడం జరిగింది. కేవలం బ్యాంకు లావాదేవీగా స్పష్టమైన రికార్డు ఉంది. ఒక్క రూపాయి కూడా వృధా కాలేదు. ప్రతి నయా పైసాకూ లెక్క ఉంది. మరి అలాంటప్పుడు ఇందులో అవినీతి, మనీలాండరింగ్ ఎక్కడ ఉంది?. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న అసంబద్ధమైన రేసు రద్దు నిర్ణయం వల్లే రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లింది. ఎలాంటి తప్పు లేకున్నా కేవలం రాజకీయ వేధింపుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు కేసుల విచారణ పేరుతో ఈ అంశాన్ని లాగుతున్నది. కచ్చితంగా ఈ అంశంలో నిజమే గెలుస్తుంది. ఇదే అంశాన్ని రాష్ట్ర ప్రజలు, కోర్టులు కూడా త్వరలో తెలుసుకుంటాయి. అప్పటిదాకా న్యాయం కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది.' అని కేటీఆర్ అన్నారు.

## ఎక్స్ నుండి వైదొలిగిన జర్మనీ మంత్రిత్వ శాఖలు

**జర్మనీ :** జర్మనీ రక్షణ, విదేశాంగ మంత్రిత్వ శాఖలు సోషల్ మీడియా వేదిక ఎక్స్ నుండి వైదొలిగాయి. జర్మనీ విదేశాంగ, రక్షణ మంత్రిత్వ శాఖలు బుధవారం తమ ప్రజా సమాచార మార్పిడిని ఎక్స్ నుండి వైదొలిగినట్లు తెలిపాయి. రక్షణ శాఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో జరుగుతున్న పరిణామాలతో అది "అసంతృప్తి" చెందిందని పేర్కొంది. యూరోపియన్ రాజకీయాల్లో మస్క్ జోక్యం చేసుకుంటున్నాడని ఆరోపణలు ఉన్నాయి. సెప్టెంబర్ నుండి ఆయన జోక్యంతో బ్రిటిష్ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్‌ను భర్తీ చేయాలని పిలుపునిచ్చారు. జర్మన్ ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్‌ను "అసమర్థ మూరు?డు" అని ముద్ర వేశారు. 2022లో మస్క్ గతంలో ట్విట్టర్ అని పిలిచే ప్లాట్‌ఫామ్‌ను కొనుగోలు చేసినప్పటి నుండి దాని వినియోగదారుల సంఖ్య పెరుగుతోందని ఎక్స్ తెలిపింది. అయితే పరిశోధనా సంస్థల పోల్స్, అధ్యయనాలు దీనికి విరుద్ధంగా ఉన్నాయి. ఇటీవల కాలంలో జర్మన్, యుకె విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు ఎక్స్ ప్లాట్‌ఫామ్‌ను విడిచిపెట్టాయి.

## కాల్పుల విరమణ ఒప్పందం ఖరారు...!

**గాజా :** ఇజ్రాయిల్ - హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ఖరారైనట్లు ఓ అధికారి తెలిపారు. అయితే కొన్ని సాంకేతికపరమైన చిక్కుల వల్ల ఒప్పందం వెల్లడి జాప్యం జరుగుతోందని ఆ అధికారి రాయిటర్స్ వార్తా సంస్థకు తెలిపారు. దీంతో గత పదిహేను మాసాలుగా గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండకు దీంతో తెరపడే అవకాశముందని పరిశీలకులు భావిస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారానికి ముందే అంటే ఈ నెల 21కి ముదే కొందు బందీలను హమాస్ విడుదల చేయొచ్చని ఇజ్రాయిల్ భావిస్తోంది. ముసాయిదా ఒప్పందం ప్రకారం, గాజాలో ఆరు వారాల పాటు కాల్పుల విరమణ జరగాలి. హమాస్ చెరలో వున్న ఇజ్రాయిల్ బందీలు, అలాగే ఇజ్రాయిల్ జైళ్లలో వున్న వందలాదిమంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేయాల్సి వుంటుంది. మొదటి దశలో ఇజ్రాయిల్ బలగాలు గాజా నుండి వైదొలగాలి. ఉధృత దాడుల కారణంగా ఇళ్లు వీడి వెళ్లిన పాలస్తీనియన్లు తిరిగి వెనక్కి రావాల్సి వుంటుంది. మొదటి దశ తర్వాత కూడా కాల్పుల విరమణ అమల్లో వుంటుందా లేదా అన్నది ప్రశ్నగా మిగిలివుంది. రాబోయే వారాల్లో మరిన్ని చర్చలు జరగాల్సి



వుంది. ఆ చర్చల ఫలితంపై ఇదంతా ఆధారపడి వుంటుంది. గాజా పాలనకు సంబంధించి నెలకొల్పాల్సిన యంత్రాంగంపై కూడా తేల్చుకోవాల్సి వుంటుంది. రెండో దశ ప్రారంభం కావడానికి ముందు ఈ 42 రోజుల్లో ఎలాంటి ఒప్పందం లేకపోతే గాజాపై మళ్లీ ఇజ్రాయిల్ దాడులు పునరుద్ధరించవచ్చు. ఈ ముసాయిదాకు హమాస్ అంగీకరించిందని ఇద్దరు అధికారులు ధ్రువీకరించారు. దీనిపై ఇంకా కసరత్తు జరుగుతోందని ఇజ్రాయిల్ చెబుతోంది.

## అంతరిక్షంలో స్పేడెక్స్ అనుసంధానం విజయవంతం

**న్యూఢిల్లీ:** స్పేడెక్స్ డాకింగ్ ప్రయోగం విజయవంతమైనట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) గురువారం ప్రకటించింది. అమెరికా, రష్యా, చైనా తర్వాత ఈ చారిత్రాత్మక ప్రయోగాన్ని చేపట్టిన నాలుగవ దేశంగా భారత్ నిలిచింది. డిసెంబర్ 30న పిఎస్ఎల్‌వి సి60 ద్వారా ప్రయోగించిన రెండు ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపిన సంగతి తెలిసిందే. ఈ రెండు ఉపగ్రహాలు ఎస్‌డిఎక్స్01 (ఛేజర్), ఎస్‌డిఎక్స్ 02 (టార్గెట్)లను ఇస్రో టెలిమెట్రీలోని మిషన్ ఆపరేషన్స్ కాంప్లెక్స్ (ఎంఒఎక్స్) నుండి అంతరిక్షంలోకి అనుసంధానం చేసినట్లు ఇస్రో



ప్రకటించింది. క్లిష్టతరమైన డాకింగ్ విధానాన్ని ఇస్రో టెలిమెట్రీ, ట్రాకింగ్ మరియు కమాండ్ నెట్‌వర్క్ (ఐఎస్‌టిఆర్‌ఎసి) పర్యవేక్షించిందని తెలిపింది. అంతరిక్ష నౌక డాకింగ్ పూర్తయిందని, ఇదో చారిత్రాత్మక క్షణమని ఇస్రో సోషల్‌మీడియా ఎక్స్‌లో పేర్కొంది. చంద్రునిపైకి భారతీయ వ్యోమగామిని పంపడం, చంద్రుని నుండి నమూనాలను భూమిపైకి తీసుకురావడం, భారతీయ అంతరిక్ష కేంద్ర నిర్వహణకు ఈ సాంకేతికత అవసరమని తెలిపింది.

## జూన్ నుండి ఎయిర్ కేరళ సేవలు ప్రారంభం


**నేడుంబస్సేరి :** జూన్‌లో ఎయిర్ కేరళ దేశీయ విమాన సేవలను ప్రారంభించనుంది. 76 సీట్ల గల విమానం సేవలు కొచ్చి నుండి మొదట ప్రారంభించనున్నారు. కొచ్చి విమానాశ్రయం ఎయిర్ కేరళ కేంద్రంగా ఉంది. మొదటి దశలో ఐదు విమానాలను లీజుకు తీసుకున్నారు. ఈ మేరకు విమానాలను అందించడానికి ఐరిష్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది. రెండేళ్లలోపు 20 విమానాలను కొనుగోలు చేయాలని ఎయిర్ కేరళ లక్ష్యంగా పెట్టుకుంది. ఎయిర్ కేరళ డ్రైవర్లు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ%ౌ% విమానాలను పొందడానికి కొరత లేదని, పైలట్ల కొరత అని తెలిపారు. దక్షిణ భారతదేశంలోని చిన్న పట్టణాలకు విమానాలను నడపడమే లక్ష్యమని తెలిపారు. కనీస రేటు వసూలు చేస్తామని అధికారులు తెలిపారు. కొచ్చి విమానాశ్రయంలో జరిగిన హబ్ ప్రకటన




కార్యక్రమానికి మంత్రి పి రాజీవ్ అధ్యక్షత వహించారు. ఎంపీలు హైబీ ఈడెన్, హారిస్ బిరాన్, అన్వర్ సదత్ ఎమ్మెల్యే, సిఐఎఎల్ డైరెక్టర్ జి మను, ఎయిర్ కేరళ చైర్మన్ అఫీ అహ్మద్, వైస్ చైర్మన్ అయూబ్ కల్లాడ, సిఇఒ హరిష్ కుట్టి, ఆషిక్ హాజరయ్యారు.

# హిండెన్ బర్గ్‌ను రద్దు చేస్తున్నా

**వాషింగ్టన్ :** అదానీ గ్రూప్ తీవ్ర ఆర్థిక అవతవకలకు పాల్పడుతోందని వెల్లడించి భారత్‌లో సంచలనం రేపిన అమెరికన్ ఇన్వెస్టిమెంట్ రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్‌ను మూసివేస్తున్నట్లు ప్రకటించారు. సంస్థను రద్దు చేస్తున్నట్లు దాని వ్యవస్థాపకుడు నెట్ ఆండర్సన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. హిండెన్ బర్గ్ తన జీవితంలో ఓ అధ్యాయం మాత్రమేనని, అదే జీవితాశయం కాదని అన్నారు. సవాళ్లు, ఒత్తిళ్లు ఎదురైనప్పటికీ ఉత్సాహంగా పనిచేశామని, ఇదంతా తనకో ప్రమేకథలా అనిపిస్తోందని పేర్కొన్నారు. 2017లో పది మంది ఉద్యోగులతో ఈ సంస్థ



ప్రారంభమైంది. షార్ట్‌సెల్లింగ్‌లో ఈ కంపెనీ పెట్టుబడులు పెడుతోంది. అదానీ గ్రూప్ సహా పలు కంపెనీల లావాదేవీల్లో అవతవకలను, అక్రమాలను, రహస్య కార్యకలాపాలను వెల్లడించింది. తాను హిండెన్ బర్గ్‌ను రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు నెట్ ఆండర్సన్ ఓ లేఖలో పేర్కొన్నారు. తాము ఎంచుకున్న ప్రణాళికలు, ఆలోచనలు ముగియడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం వెనుక ఎవరి బెదిరింపులు కానీ, ఆరోగ్య, వ్యక్తిగత సమస్యలు కానీ లేవని అన్నారు. ఓ నిర్దిష్టమైన సమయంలో విజయవంతమైన కెరీర్ స్వార్థపూరిత చర్యలకు దారితీస్తుందని అన్నారు. గతంలో తనను తాను నిరూపించుకోవాలని భావించానని, ఇప్పుడు కంఫర్ట్‌జోన్‌లో ఉన్నానని అన్నారు. తమ టీమ్‌లోని ప్రతి ఒక్కరూ మంచి స్థానాల్లో ఉండాలనుకుంటున్నారని అన్నారు. వారందరికి అవసరమైన సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆండర్సన్ తన లేఖలో పేర్కొన్నారు. గతేడాది చివరలో సంస్థ రద్దు గురించి తన కుటుంబం, స్నేహితులు, కంపెనీ సభ్యులతో చర్చించానని అన్నారు. ఈ సంస్థను ప్రారంభించే సమయంలో సమర్థవంతంగా నిర్వహించగలనా అని అనుమానించానని, సంస్థను ప్రారంభించేందుకు అవసరమైన ఆర్థిక నేపథ్యం లేదని, బంధువులు ఎవరూ ఈ రంగంలో లేరని అన్నారు.

# ఎట్టకేలకు యూన్ అరెస్టు

**సియోల్ :** ఏకపక్షంగా మార్షల్‌లా విధించి సస్పెండయిన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను లా ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. వందలాదిమంది దర్యాప్తు అధికారులు, పోలీసు అధికారులు బుధవారం అధ్యక్షుడి ప్రాంగణానికి చేరుకున్న దాదాపు ఐదు గంటల తర్వాత ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు దక్షిణ కొరియా అవినీతి నిరోధక సంస్థ తెలిపింది. భవనంలోకి వెళ్లడానికే మూడు గంటలు పట్టిందని పేర్కొంది. డిసెంబరు 3న జారీ చేసిన మార్షల్ లా డిక్రీపై ప్రశ్నించేందుకు హాజరుకావాల్సిందిగా అధికారులు పంపిన సమన్లను ఆయన ధిక్కరిస్తూ వచ్చారు. తన చర్యలపై దర్యాప్తు చేసేందుకు అవినీతి నిరోధక సంస్థకు అధికారం లేదంటూ తోసిపుచ్చుతూ వచ్చారు. హింసను నిరోధించేందుకే తాను ఈ చర్య తీసుకోవాల్సి వచ్చిందన్నారు. పెద్ద ఎత్తున అధ్యక్ష భవనానికి చేరుకున్న దర్యాప్తు అధికారులు తొలుత అధ్యక్షుడి న్యాయవాదుల తో చర్చలు జరిపారు. ఆ తరువాత ఆయనను అరెస్టు చేయడానికి గంటల కొద్దీ సమయం పట్టింది. అవినీతి నిరోధక సంస్థ కార్యాలయానికి వెళ్లడానికి ముందు యూన్ విడుదల జేసిన ఓ వీడియోలో దేశంలో చట్టబద్ధ పాలన కుప్పకూలిందని ఆరోపించారు.

## మాజీ అర్మీ చీఫ్ సహా 19మందికి 12ఏళ్ల జైలు

**ఢాకా :** మాజీ అర్మీ చీఫ్ హర్నూర్ రషీద్, మరో 18మందికి 12 ఏళ్లపాటు జైలు శిక్ష విధిస్తూ బంగ్లాదేశ్ కోర్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. మనీ లాండరింగ్‌కు, నిధుల స్వాహాకు పాల్పడినందుకు 4,500కోట్ల టాకాలకు పైగా జరిమానా విధించింది. మాజీ సైనిక చీఫ్, చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) రషీద్, డెస్టినీ మల్టీపర్పస్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రఫికల్ అమిన్‌లకు ఈ కేసులో చెరో 12ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ ఢాకా ప్రత్యేక న్యాయమూర్తి కోర్టు-4 ఆదేశాలు జారీ చేశారు. తాము దుర్వినియోగం చేసిన నిధులకు రెట్టింపు మొత్తాన్ని అంటే 4,515.57 కోట్లు టాకాలను వారు జరిమానాగా చెల్లించాలని కోర్టు పేర్కొంది. సైన్యం నుండి రిటైరైన తర్వాత రషీద్‌ను ఈ ఎంఎల్‌ఎం కంపెనీ డైరెక్టర్‌గా సంస్థ నియమించింది. 2016లో ఈ కేసు విచారణ ప్రారంభమైంది. డెస్టినీ గ్రూపు చైర్మన్‌ను, రషీద్‌ను, మరో ఎగ్జిక్యూటివ్‌ను కోర్టు నుండే జైలుకు తీసుకెళ్లిపోయారు. మిగిలిన దోషులందరూ పరారీలో వున్నారు. వారి పరోక్షంలోనే కోర్టు వారిపై విచారణ జరిపింది. వెంటనే వారి అరెస్టుకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది.

## సిపిఎం 24వ అఖిల భారత మహాసభల లోగో ఆవిష్కరణ

**మదురై:** భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్) 24వ అఖిల భారత మహాసభలు 2025, ఏప్రిల్ 2 నుండి 6వ తేదీ వరకు తమిళనాడులోని మదురైలో జరగనున్నాయి. ఈ సందర్భంగా మధురైలోని తీక్కతిర్ హాలులో గురువారం అఖిల భారత మహాసభల లోగోని కేంద్ర కమిటీ సభ్యురాలు యు.వాసుకి ఆవిష్కరించారు. ఈ క్రమంలో ఆహ్వాన కమిటీ ఆఫీసు ప్రారంభ సమావేశానికి తమిళనాడు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.షణ్ముగం అధ్యక్షత వహించారు.




ఆహ్వాన కమిటీ కార్యదర్శి, ఎంపీ సు.వెంకటేశన్ స్వాగత ప్రసంగం చేశారు. అనంతరం కేంద్ర కమిటీ సభ్యుడు, ఆహ్వాన కమిటీ చైర్మన్ కె.బాలకృష్ణన్ ఆహ్వాన కమిటీ కార్యాలయాన్ని ప్రారంభించి, కీలక ప్రసంగం చేశారు. ఈ మేరకు తమిళ, ఆంగ్ల భాషల్లో వేరువేరుగా లోగోలను రూపొందించారు. మహాసభలను జయప్రదం చేయాలని దేశ ప్రజలకు ఆహ్వాన కమిటీ పిలుపునిచ్చింది.

## దల్లేవాల్‌కు మద్దతుగా 111 మంది నిరవధిక దీక్ష

**న్యూఢిల్లీ :** పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని కోరుతూ రైతు జగ్జిత్ సింగ్ దల్లేవాల్ గత 50 రోజులుగా కొనసాగిస్తున్న నిరవధిక నిరాహార దీక్షకు మద్దతుగా 111 మంది పంజాబ్ రైతులు దీక్ష మొదలుపెట్టారు. హర్యానాలోని ఖనౌరి సరిహద్దుల్లో నల్ల దుస్తులు ధరించి బుధవారం నిరసనకు దిగారు. రైతుల దీక్షను అడ్డుకునేందుకు హర్యానా సరిహద్దు సమీపంలో భారీగా పోలీసుల్ని మోహరించారు. దల్లేవాల్ నిరవధిక దీక్ష బుధవారం నాటితో 50వ రోజుకు చేరుకుంది. ఆయన కేవలం నీళు సేవిస్తూ ఇన్నాళ్లు గడిపారు. ఇప్పుడు నీళ్లు తాగడం కూడా ఇబ్బందిగా మారినట్లు రైతులు పేర్కొన్నారు. అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. రైతు నేత దల్లేవాల్ ఆరోగ్యం క్షీణిస్తున్నట్లు



డాక్టర్లు చెప్పారు. ఆయనకి కీటోన్ స్థాయి ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. మజిల్ మాస్ కూడా పడిపోయినట్లు వెల్లడించారు. బుధవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి 111 మంది రైతులు కొత్తగా నిరవధిక దీక్షకు దిగినట్లు రైతు నేత అభిమన్యు కోహర్ తెలిపారు. దల్లేవాల్ కన్నా ముందే తమ ప్రాణాలు బలి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆ రైతులు చెప్పారు. రైతుల పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న రైతు నేత దల్లేవాల్ ఆరోగ్యం 'స్థిరంగా' ఉందని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం చెప్పడంతో సుప్రీంకోర్టు ఆయన రక్త పరీక్షల ఫలితాలను అందజేయాలని ఆదేశించింది.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా దేవాలయాల అభివృద్ధి

**- సత్యం శ్రీరంగం**

**కూకట్పల్లి (మన వెలుగు) జనవరి 16 :** కూకట్ పల్లి గ్రామంలోని ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానం నూతన ఆలయ కమిటీ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిధులుగా హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కుల,మతాలకు రాజకీయాలకు అతీతంగా ఆలయాలను అభివృద్ధి చేస్తామని అన్నారు, రాన్నున్న రోజుల్లో కూకట్ పల్లి నియోజకవర్గంలో అన్ని కమిటీలో పూర్తి స్థాయిలో నియామకాలు చేపడుతామని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సాదు ప్రతాపరెడ్డి మరియు బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు, డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




# సేవాలాల్ దీక్ష గురువును సన్మానించిన ఎమ్మెల్యే

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 16 :** సేవాలాల్ దీక్ష గురువు ప్రేమ్ సింగ్ మహారాజ్ ను ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ గురువారం తన నివాసం లో సత్కరించారు. ఫిబ్రవరి 16న అమ్మ వారి క్షేత్రమైన బాసర లో సేవలాల్ జయంతి ని భారీ స్థాయి లో జరుపుకోనున్న సందర్భంగా బంజారా నాయకులు ఎమ్మెల్యే ను కలిశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ కు బాసర తో అనుబంధం ఉందని, అప్పట్లో 45 రోజుల పాటు అమ్మ వారి క్షేత్రంలో సేవలాల్ మహారాజ్ తపస్సు చేసారన్నారు. స్థల పురాణం లో చరిత్ర ఉందన్నారు. అందులో భాగంగానే భారీ స్థాయి లో వేడుకలు జరుపుకుంటున్నామని, కార్యక్రమనికి తెలంగాణ, మహారాష్ట్ర, బంజారా ఎమ్మెల్యే, ఎంపి లను ఆహ్వానిస్తున్నామన్నారు. వేలాది భక్తగణం హాజరు అవుతారని, అందరికి అన్నదానం చేయడానికి ముందుకు వచ్చిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు.



# సురక్షితంగా భైంసాకు చేరిన యాత్రికుల బృందం

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 16 :** ఉత్తరప్రదేశ్ లోని బృందావన్ లో భైంసాకు చెందిన యాత్రికుల బస్సు అగ్నికి ఆహుతి కాగా, సిలెం దురుపతి అనే వృద్ధుడు సజీవ దహనం కాగా అక్కడే అంత్యక్రియలు జరిపారు. సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన యాత్రికులను భైంసాకు రప్పించడానికి ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి ఏర్పాట్లు చేయించారు. దారి ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం చే ఒక్కొక్కరికి 1500 రూపాయలు ఇప్పించారు.రెండు వాహనాల్లో యాత్రికులు గురువారం సాయంత్రం సురక్షితంగా భైంసాకు చేరుకున్నారు. భైంసా లోని ఎమ్మెల్యే నివాసానికి యాత్రికులు వచ్చి ఒక్కసారిగా కన్నీటి పర్యంతమయ్యారు. ఒకరిని కోల్పోయామని, తమకు పెద్ద ప్రమాదం తప్పిందని, బోరున విలిపించారు. ఎమ్మెల్యే వారిని ఓదార్చారు. నేనున్నానంటూ భరోసా కల్పించారు. యాత్రికుల, కుటుంబ సభ్యులు, బంధువులతో ఎమ్మెల్యే నివాసం జనసందోహంతో నిండిపోయింది. సిరం దురుపతి భార్య ఎల్లవ్వ తన భర్తను కోల్పోయి కన్నీరు పెట్టడంతో ప్రతి ఒక్కరి హృదయం ద్రవించింది. ఎమ్మెల్యే రామారావు పటేల్ అక్కున చేర్చుకొని ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని అందరిని పలకరించారు.అక్కడే భోజన ఏర్పాట్లు చేయించి యాత్రికులకు వడ్డన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు యాత్రికులు కృతజ్ఞతలు చెప్పారు. అక్కడి ప్రభుత్వం తమకు అన్ని విధాలుగా ఆదుకుందని, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అక్కడి ప్రాంత ప్రజా ప్రతినిధులు, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులు, తమ వద్దకు వచ్చి భోజన ఏర్పాట్లతోపాటు, ఉండేందుకు వసతి కల్పించారన్నారు. దురుపతి అంత్యక్రియలు ముగియగానే తమకు వాహనాలు ఏర్పాటుచేసి ఆర్థిక సాయం చేశారన్నారు. ప్రమాదం నుంచి గట్టెక్కామని, ఒకవేళ బస్సులో అందరూ ఉంటే తమ ప్రాణాలు పోయేవని కన్నీటి పర్యంతమయ్యారు.



# జాతర ముసుగులో పేకాట

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 16 :** సారంగాపూర్ మండలం బండ రేవు తాండలో జరిగిన నానోజీ మహారాజ్ జాతరలో జూదం ఆడుతున్న పేకాటరాయుళ్లపై జిల్లా పోలీసులు దాడి చేశారు. సెక్యూరిటీ బృందాలు, పటిష్టమైన పెట్రోలింగ్ వ్యవస్థతో జూద స్థావరాలపై ఆకస్మిక దాడులు చేసి, జూదరులను అరికట్టారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల జూదం పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా పోలీసులు నానోజీ మహారాజ్ జాతరలో ఉన్న పేకాట కేసినోలను అరికట్టారు. సారంగాపూర్ మండలం బండ రేవు తాండలో భారీ ఎత్తున పేకాట ఆడుతున్న దృశ్యాలు పోలీసులకు తెలుసుకున్న తర్వాత, వారు ప్రత్యేకంగా పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్టపరిచారు. ఈ క్రమంలో, పోలీసులు మూడు బృందాలతో జూదం ఆడే ప్రదేశాలను గాలించి దాడి చేశారు.పేకాటరాయుళ్లు జాతర ముసుగులో టెంట్లను వేసి దుకాణాల మాదిరిగా పరిచయం చేసుకుని జూదం ఆడుతున్నారు. పోలీసులు వాటిని చాకచక్యంగా గుర్తించి ఆకస్మికంగా దాడి చేసారు. ఈ దాడి కారణంగా జూదరులు తమ స్థావరాలను విడిచిపెట్టి పారిపోయారు. మహారాష్ట్ర నుంచి వచ్చిన పేకాటరాయుళ్లు మూడు రోజులపాటు ఈ జాతరలో జూదం ఆడేవారని సమాచారం.జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, పేకాట జూదం కుటుంబాలను అరికట్టేలా పనిచేస్తోంది. జూదం ఆడితే కఠిన చర్యలు తప్పవు," అని హెచ్చరించారు. ఆమె భక్తి భావంతో జాతరను జరపాలని సూచించారు, జూదం తో కాకుండా. పండగలలో జూదం చేసే వారిపై తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆమె చెప్పుకొచ్చారు.



# మానసిక, శారీరక దృఢత్వాన్ని క్రీడల వల్ల సాధించవచ్చు

- **అనునిత్యం విధులలో ఉండే పోలీసులకు వార్షిక క్రీడలు ఉల్లాసాన్ని కలిగిస్తాయి**
- **అట్టహాసంగా ప్రారంభమైనా వార్షిక జిల్లా పోలీసు క్రీడలు**
- **రెండు రోజుల పాటు కొనసాగనున్న క్రీడా పోటీలు**
- **వాలీబాల్, రన్నింగ్ పోటీలను ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరిచిన జిల్లా ఎస్పీ**

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 16 :** క్రీడలతో స్నేహ భావం పొందడంతో పాటు పని ఒత్తిడి నుండి రిలీఫ్ అవడానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అనునిత్యం విధులలో, నిరంతరం పనిలో నిమగ్నమైన జిల్లా పోలీసులకు ఆటవిడుపుగా జిల్లా పోలీసు వార్షిక క్రీడలు నిర్వహించడం జరిగిందని అన్నారు. గురువారం ఉదయం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానం నందు జిల్లా ఎస్పీ పాల్గొని పోలీసు క్రీడలను ప్రారంభించారు. మొదటగా క్రీడలను ప్రారంభిస్తున్నట్లు జిల్లా ఎస్పి తెలిపారు. తదుపరి పరేడ్ మైదానం నందు జిల్లాలోని నాలుగు బృందాలుగా ఉన్నటువంటి ఉంటూ చక్కటి పరేడ్ ను నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనాన్ని అందజేయడం జరిగింది. తదుపరి స్పోర్ట్స్ జెండాను అధికారుల సమక్షంలో ఎస్పి ఆవిష్కరించడం జరిగింది. స్పోర్ట్స్ ప్రారంభమైనట్లు తెలియజేస్తున్నటువంటి బెలూన్లను గాలిలోకి వదిలి జిల్లా పోలీసు వార్షిక క్రీడలను ప్రారంభించారు. అదేవిధంగా క్రీడాజ్యోతిని క్రీడాకారులైనటువంటి వారు పరిట మైదానం చుట్టూ తిరిగి ఎస్పి గారికి అందజేయగా వారు క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం క్రీడాకారులచే ఎలాంటి రాగద్వేషాలు లేకుండా నిష్పక్షపాతంగా క్రీడలను ఆడతామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ.. మొదటగా క్రీడా పోటీలలో పాల్గొననున్న క్రీడాకారులందరికీ అభినందనలు తెలియజేస్తూ, క్రీడలు ఆడే స్ఫూర్తి గొప్పదని ప్రతి ఒక్కరూ క్రీడలను ఆడుతూ మానసిక శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. ఇలాంటి క్రీడా పోటీల లోనే ప్రతి ఒక్కరి ప్రతిభ కనబడుతుందని తెలియజేశారు. క్రీడలలో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనవలసిందిగా తెలియజేశారు. ప్రతిరోజు విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి ఆటవిడుపుగా ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహిస్తారని వాటిలో ప్రతి ఒక్కరూ పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పొందవలసిందిగా తెలిపారు. ఇలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల ఉద్యోగుల మధ్య సఖ్యత పెరిగి, విధులలో కలిసిమెలిసి పనిచేస్తూ ఉండడం జరుగుతుందని తెలిపారు.తదుపరి రన్నింగ్, వాలీబాల్ క్రికెట్ క్రీడలను జిల్లా ఎస్పీ గారు ఆడి క్రీడాకారులను ప్రోత్సహించి ఉత్సాహపరిచారు. ముఖ్యంగా ఈ క్రీడలు రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు అందులో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాట్మెంటన్, అథ్లెటిక్స్, క్యారం, చెస్ లాంటి వివిధ అంశాలలో ఈ క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీ లు రఘుచందర్, రాములు ,రంగా రెడ్డి ,ఏవో శశికల,డిసిఆర్బీ,ఎస్బి ఐటి కొర్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫీ ఖాన్, సి.ఐ లు రాం నరసింహారెడ్డి, వేణుగోపాల్,రవి,కృష్ణారెడ్డి, నిరంజన్ రెడ్డి ,సురేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్,రామకృష్ణ, వేణు మరియు ఎస్. ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# శ్రీ సీతారాముల ఆలయ నిర్మాణంలో ఆర్మూర్ సంతోష్ రెడ్డి కీలక పాత్ర

**- అష్ట గ్రామం ప్రముఖ పుణ్యక్షేత్రంగా మారాలి**

**- భగీరథ ప్రయత్నాన్ని తలపించిన ఆలయ నిర్మాణం**

**ముధోల్ (మన వెలుగు) జనవరి 16 :** ముధోల్ నియోజకవర్గం లోని ఆష్ట గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయాన్ని ఆలయ కమిటీ చైర్మన్ ఆర్మూర్ సంతోష్ రెడ్డి-గ్రామస్తులు- కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్మించారు. శ్రీ సీతారాముల ఆలయ నిర్మాణంలో చైర్మన్ ఆర్మూర్ సంతోష్ రెడ్డి కీలకంగా వ్యవహరించారు ఆలయ నిర్మాణానికి ఆయిన ఖర్చులో దాదాపు సగం వరకు భరించారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ముందుగా రామాలయ నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యులు పవిత్ర గోదావరి నది సమీపంలో స్థలాన్ని ఎంపిక చేశారు. లోతట్టు ప్రాంతం కావడంతో పాటు వర్షాకాలంలో గోదావరి అమ్మ ఉధృతంగా ప్రవహిస్తే పరిసర ప్రాంతాలు పెద్ద ఎత్తున జలమయ%శీ% అవుతాయి. దీంతో అనువైన స్థలం లో ఆలయ నిర్మాణానికి కమిటీ సభ్యులు తన ప్రయత్నాన్ని ప్రారంభించాయి గ్రామ సమీపాన ఆలయ నిర్మాణానికి అనువైన స్థలాన్ని చూశారు. రామాలయ నిర్మాణంతో పాటు విశాలమైన స్థలం అవసరం కావడంతో చైర్మన్ తో పాటు సభ్యులు విశ్వకర్మ బ్రాహ్మణుల చర్చించి వారిని ఒప్పించారు. విశ్వకర్మ సంఘం సభ్యులు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామికి ఆలయాన్ని నిర్మిస్తేనే శ్రీ రామాలయానికి స్థలం కేటాయిస్తామని చెప్పడంతో ఆర్మూర్ సంతోష్ రెడ్డి ఒప్పుకున్నారు దీంతో రామాలయ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి ఆలయ నిర్మాణానికి ఎన్ని ఒత్తిడిలు వచ్చిన ధైర్యంతో ముందుకు సాగారు. భగీరథుడు ఎంతో కష్టపడి దివి నుండి గంగను భూమికి తీసుకువచ్చిన విధంగానే ఆర్మూర్ సంతోష్ రెడ్డి రామాలయ నిర్మాణానికి తన ప్రయత్నాన్ని ఆపకుండా ముందుకు వెళ్లిన తీరు అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది. ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చి కుటుంబ సభ్యుల సహకారంతో ధ్వజస్తంభం ఉత్సవ విగ్రహాలు ఎగిన మండపాలు నవగ్రహ మండపాలు విద్యుత్ సదుపాయం తో పాటు ఆలయ అభివృద్ధికి కృషి చేశారు.



**ప్రముఖ పుణ్యక్షేత్రంగా మారాలి :-** అష్ట గ్రామంలోని శ్రీ సీతారాముల ఆలయం నిర్మించాలని బలమైన సంకల్పంతో ముందుకు ఐక్యంగా అడుగులు వేశాం. రామాలయ నిర్మాణంలో ఎన్ని అడ్డంకులు వచ్చిన అందరి సహకారంతో పూర్తి చేశాం. ఆలయ నిర్మాణానికి విశ్వకర్మ సంఘం సహకారం మరువలేనిది. శ్రీరాముని కార్యానికి సాక్షాత్తు అ భగవంతుడే వెంట ఉన్నాడనే నమ్మకంతో పనులు ముందుకు సాగించాం. ఆలయ నిర్మాణానికి తన వంతు బాధ్యతగా రూ.45 లక్షలు అందజేయడాకిని కుటుంబ సభ్యులు సహకారం అందించడం ఆనందాన్ని కలిగించింది. అయోధ్యలోని రామ మందిర నిర్మాణం స్ఫూర్తితో తమ గ్రామంలోని రామాలయం ప్రముఖ పుణ్యక్షేత్రంగా మారాలి.

**శ్రీ రామాలయ నిర్మాణానికి కృషి చేశారు :-** గ్రామంలోని శ్రీ సీతారాముల ఆలయంలో ప్రాణ: ప్రతిష్ట మహోత్సవం పండుగ వాతావరణాన్ని తలపించే విధంగా నిర్వహించా ము. ఆధ్యాత్మిక కల ఉట్టిపడేలా మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించారు. ఆడపడుచులు అందరికీ హారతులను ఆలయ చైర్మన్ ఆర్మూర్ సంతోష్ రెడ్డి అందించారు. ఆలయ నిర్మాణం ప్రారంభ దశ నుండి పూర్తయ్యే వరకు తనదైన శైలిలో ముందుకు సాగిన తీరు అద్భుతం.

**అందరిని ముందుండి నడిపారు :-** అష్ట గ్రామంలో శ్రీ రామాలయ నిర్మాణానికి అలందరిని కలుపుకొని ముందుకు నడిపారు. ఆర్మూర్ సంతోష్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి పనులకు అన్ని రకాలుగా సహాయ సగం అందించారు. గతంలో సైతం ఎన్నో సేవా కార్యక్రమా లను చేపట్టారు. శ్రీ రామచంద్రుడి ఆశీర్వాదంతో ఆలయ నిర్మాణం పూర్తి చేశారు.

## బాధిత కుటుంబానికి పరమర్శించిన ఎమ్మెల్యే




**ముధోల్ (మనవెలుగు) జనవరి 16 :** ముధోల్ మండలంలోని మచ్కల్ గ్రామంలో ఇటీవలే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ సామీ కోడలు అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు జి.విఠల్ రెడ్డి గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. మాజీ శాసనసభ్యుల వెంట మాజీ పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి , మచ్కల్ మాజీ సర్పంచ్ మైసజీ ,గోవింద్ పటేల్, అవధూత్, దత్త, విఠల్, కార్యకర్తలు ఉన్నారు

## ఎమ్మెల్యేను కలిసిన డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం



**ముధోల్ (మన వెలుగు) జనవరి 16 :** బైంసా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం గురువారం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తో భేటీ అయ్యారు. ప్రభుత్వం పియం ఉషా కింద కళాశాలకు ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడంతో పనులు సత్వరమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా కళాశాల సౌకర్యాలు, విద్యార్థుల చదువుల అంశంపై ఎమ్మెల్యే ఆరా తీశారు. పనులు తక్షణమే ప్రారంభించేలా అధికారులకు సూచనలు ఇస్తానని ఆయన అన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కళాశాల ప్రిన్సిపల్ బుచ్చయ్య, వైస్ ప్రిన్సిపల్ రఘునాథ్, అధ్యాపకులు సుధాకర్, పి. జి. రెడ్డి, శంకర్, ఓం ప్రకాష్, భీమ్రావ్, తదితరులు ఉన్నారు.

## పవర్‌ఫుల్ దివ్యౌషధం..

### ఆ సమస్యలను మడతపెట్టేస్తుంది..

కీరదోసల్లో ఎన్నో రకాల పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని తినడం వల్ల పలు జబ్బులు సులభంగా నయమవుతాయి. అందుకే వీటిని ఎక్కువగా సలాడ్స్‌లో ఉపయోగిస్తారు. అంతేకాకుండా స్నాక్స్‌లా తింటుంటారు. కీర దోస తినడం వల్ల బరువు తగ్గడంతోపాటు.. గుండెజబ్బుల సమస్యలు దూరమవుతాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఈ పోషకాలు అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.. కీరలోని పోషకాలు కణజాలాలను బలోపేతం చేసేందుకు దోహదపడతాయి. మనం సాధారణంగా కీరదోసకాయను సలాడ్ రూపంలో తింటాము.. ముఖ్యంగా వేసవిలో దాని డిమాండ్ పెరుగుతుంది.. ఎందుకంటే ఇది మన శరీరాన్ని డీహైడ్రేషన్ నుండి రక్షిస్తుంది.. అయితే, వేసవికాలంతోపాటు శీతాకాలంలో దోసకాయ తినడం ఆరోగ్యానికి చాలా మంచిది.. చల్లని వాతావరణంలో కీరదోస తినడం అనేక ప్రయోజనాలను అందిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: కీరదోసకాయ మన కడుపులోని వేడిని తగ్గించేందుకు సహాయపడుతుంది.. అలాగే కడుపును చల్లగా ఉంచేలా చేస్తుంది. ఇందులో కరిగే ఫైబర్ ఉంటుంది.. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే, ఇందులో నీరు సమృద్ధిగా ఉండటం వల్ల మలబద్ధకం నుంచి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది.. ఇది ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది.. ఇంకా ప్రేగు కదలికను మెరుగుపరుస్తుంది. చర్మానికి మేలు చేస్తుంది: కీరదోసకాయలు మన చర్మానికి చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. అందుకే దీనిని అనేక ఫేస్ ప్యాక్‌లు, సౌందర్య ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. కీరదోసకాయలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి.. కాబట్టి మనం దీనిని తింటే చర్మం సహజంగా కాంతివంతంగా మారుతుంది. హార్ట్ ఎటాక్ రిస్క్ తగ్గుతుంది: హార్ట్ ఎటాక్ రిస్క్ తగ్గించేందుకు, నివారించడానికి కీరదోసకాయలు తప్పనిసరిగా తినాలి. ఈ కూరగాయలలో డైటరీ ఫైబర్, మెగ్నీషియం, పొటాషియం పుష్కలంగా ఉన్నాయి. దీని కారణంగా అధిక రక్తపోటు సమస్య ఉండదు. గుండెపోటు ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. బరువు తగ్గుతుంది: చలికాలంలో కీరదోసను రెగ్యులర్‌గా తింటే క్రమంగా బరువు తగ్గుతారు.. వాస్తవానికి చలి వల్ల చాలామంది ఇంటి నుంచి బయటకు వెళ్ళడానికి ఇష్టపడరు.. దీని కారణంగా శారీరక శ్రమ కూడా తగ్గుతుంది. ఈ కాలంలో ఆయిల్ ఫుడ్ కు బదులు దోసకాయ తింటే.. క్యాలరీలు తీసుకోవడం తగ్గడమే కాకుండా బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఎముకలకు మంచిది: రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో, ఎముకలు పటుత్వాన్ని కోల్పోకుండా కాపాడటంలోనూ కీరదోసకాయలు సహాయపడుతాయి.



## రైస్ వండే ముందు బియ్యాన్ని ఎన్ని సార్లు కడగాలి.?

మన ఆహారంలో రైస్ చాలా ముఖ్యమైనది. కానీ బియ్యం వండే ముందు 2-3 సార్లు శుభ్రంగా కడగడం ద్వారా రాళ్లు, ధూళి, పురుగులను తొలగించవచ్చు. రైస్‌ను 15-30 నిమిషాలు నానబెట్టడం వల్ల అది మెత్తగా ఉడుకుతుంది, జీర్ణక్రియ సులభతరమవుతుంది, శరీరానికి అవసరమైన పోషకాలు మెరుగ్గా అందుతాయి. పైగా ఇది నిద్ర సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. రైస్ శుభ్రతను పాటించడం మన ఆరోగ్యానికి మంచిది. మన రోజువారీ ఆహారంలో చాలా ముఖ్యమైనది రైస్. ఏ రకమైన వంట చేయాలన్న దానికి రైస్ చాలా అవసరం ఉంటుంది. అయితే కొంతమంది రైస్ వండే విషయంలో జాగ్రత్తలు తీసుకోరు. కానీ తీసుకోవాలంటున్నారు నిపుణులు. రైస్ వండే ముందు శుభ్రంగా కడగడం చాలా అవసరమట. బియ్యంలో రాళ్లు, ధూళి, పురుగులు ఉంటే అవి వంటకు మంచివి కావు అంటున్నారు. రైస్‌ని వండే ముందు శుభ్రంగా కడగడం చాలా అవసరం. బియ్యంలో రాళ్లు, ధూళి, పురుగులు ఉంటే అవి వంటకు మంచివి కావు. అందుకే బియ్యాన్ని 2 లేదా 3 సార్లు నీటితో కడగాలి. ఇలా చేయడం వల్ల మురికి పోతుంది. అలాగే ఈ రైస్ ని తిన్న ఆరోగ్యం పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తవు. రైస్ నానబెట్టడం వల్ల మెత్తగా ఉడికేలా చేస్తుంది. ఇది జీర్ణక్రియ సులభంగా జరిగేలా చేస్తుంది. ప్రతి రోజు వంటలో రైస్ ని నానబెట్టి వాడటం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది వంటకాల రుచిని కూడా మెరుగుపరుస్తుంది. బాస్మతి రైస్ అయితే 30 నిమిషాలు నానబెట్టాలి. సాధారణ రైస్ అంటే చిన్న ధాన్యాలతో ఉండే రైస్ ని 15-20 నిమిషాలు నినబెడితే సరిపోతుంది. ఇలా ఈ సమయానికి నానబెట్టడం వల్ల వంట ఫాస్ట్ గా కంప్లీట్ అవుతుంది పైగా రైస్ రుచిగా ఉంటుంది. ఇలా రైస్ ని నానబెట్టడం ద్వారా స్టార్చ్ కొంతమేరకు తగ్గిపోతుంది. ఇది బియ్యాన్ని తేలికగా జీర్ణమయ్యేలా చేస్తుంది. ఈ రైస్ తినడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు మెరుగ్గా అందుతాయి. పైగా నిద్ర సరిగా పట్టడంలో కూడా సహాయపడుతుంది. ఒక గిన్నెలో రైస్ తీసుకుని 3 టైమ్స్ వాష్ చేయండి. ఇలా చేశాక రైస్ కంటే ఎక్కువ వాటర్ ని వేసి కొద్దిసేపు ఉంచితే సరిపోతుంది. వంట చేసే ముందు ఈ నీటిని పారబోసి వేరే నీటిని తీసుకోండి. నానబెట్టి వంట చేయడం వల్ల చాలా ఫాస్ట్ గా రైస్ అవుతుంది. దీని వల్ల మీ గ్యాస్, కరెంట్ రెండు కూడా ఆదా అవుతాయి. ఇలా నానబెట్టిన రైస్ తినడం వల్ల పోషకాలు శరీరానికి సులభంగా అందుతాయి. ఇది శక్తిని ఇవ్వడమే కాకుండా ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియ సులభతరం అవుతుంది. ఇది నిద్ర సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.



## మాజీ ఎమ్మెల్యేను కలిసిన రంజని గ్రామస్తులు



**ముధోల్ (మనవెలుగు) జనవరి 16 :** కుబీర్ మండలంలోని రంజని గ్రామంలో జగదంబ సేవాలాల్ నూతన ఆలయ%శీ% నిర్మాణం కావాలని మాజీ ఎమ్మెల్యే జి. విట్టల్ రెడ్డి ను కోరడం జరిగింది. వెంటనే స్పందించి ఎండోమెంట్ సర్వయర్ ను పంపించి ఆలయం నిర్మాణం ప్లాన్ వేసి గురువారం గ్రామస్థులకు అందచేయటం జరిగింది. ఆలయ నిర్మాణం కోసం జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క-దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే మందిరం కూడా మంజూరు చేయిస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చౌహాన్ శంకర్, మాజీ ఎంపీపీ తూమ్ రాజేశ్వర్, మాజీ సర్పంచ్లు బాలాజీ, దేవేందర్, జైవంత్, మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ దిగంబార్ పటేల్, హిర, మోహన్, గజానాన్ నాయక్, అర్జున్ నాయక్, బాపు రావు, మారుతీ,మధుకర్, రాంనాయక్, రాందాస్ పులసింగ్, బాలాజీ, తండా వాసులు ఉన్నారు.


## ప్రహరీ నిర్మాణానికై నిధులు మంజూరు చేయండి



**ముధోల్ (మనవెలుగు) జనవరి 16 :** మండల కేంద్రమైన ముదోల్లోని అంబేద్కర్ నగర్లోని కమ్యూనిటీ హాల్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి-నీటి సౌకర్యం కల్పించడానికి బోరు వేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ను సభ్యులు కలిసి విన్నవించారు. ఎమ్మెల్యే నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించారని తెలిపారు. నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చంద్రకాంత్, ఉపాధ్యక్షులు పవన్ కుమార్, కోశాధికారి సుదర్శన్, సలహాదారులు ప్రకాష్ వాగ్మారే, వందేమాతరం వాగ్మారే, మాజీ ఎంపీటీసీ సభ్యుడు దేవోజి భూమేష్, బిజెపి నాయకులు తాటివార్ రమేష్, ఆర్ఎంపి-పిఎంపి అసోసియేషన్ మండల అధ్యక్షుడు చాతరాజు దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ డ్రింక్స్ పరగడుపున తాగి చూడండి

చలికాలం వచ్చిందంటే ఒంట్లో యూరిక్ యాసిడ్ నిల్వలు పెరిగిపోతాయ్. దీంతో రకరకాల ఆరోగ్య సమస్యలు చుట్టు ముడతాయి. ఈ సమస్యను నేచురల్ గా వదిలించుకోవాలంటే కొన్ని చక్కని చిట్కాలు చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా వంట గదిలో దొరికే పదార్థాలతో చేసిన పానియాలు పరగడుపున తాగితే కొన్ని రోజుల్లో ఈ సమస్య నుంచి బయటపడొచ్చు. యూరిక్ యాసిడ్ సమస్య చాలా మందిని వేధిస్తుంది. రక్తంలో ఇది పెరిగితే వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఇటీవల కాలంలో ఈ సమస్య చాలా మందిలో రోజురోజుకు పెరుగుతోంది. ఫలితంగా కీళ్లలో నొప్పి కనిపిస్తుంది. అందుకే యూరిక్ యాసిడ్ నియంత్రణలో ఉంచుకోవడం అవసరం. దీన్ని నియంత్రించడానికి అనేక మార్గాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా కొన్ని రకాల పదార్థాలతో చేసిన హెల్తీ డ్రింక్స్ ఉదయాన్నే ఖాళీ కడుపుతో తీసుకుంటే ఈ సమస్య నుంచి సులువుగా బయటపడవచ్చు. ఉదయం నిద్రలేచిన వెంటనే ఒక గ్లాసు గోరువెచ్చని నిమ్మరసం తాగడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇది శరీరంలో యూరిక్ యాసిడ్‌ను తగ్గిస్తుంది. యాసిడ్ ఏర్పడకుండా చేస్తుంది. ఇందులోని నీరు యూరిక్ యాసిడ్‌ని వదిలించుకోవడానికి సహాయపడుతుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా ఉన్నాయి. గూస్బెర్రీ రసం కూడా తాగవచ్చు. ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేయడానికి సహాయపడుతుంది. ఇది రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. శరీరంలో పెరిగిన యూరిక్ యాసిడ్‌ను నియంత్రిస్తుంది. తులసి ఆకులను నీటిలో బాగా మరిగించి టీలా తాగవచ్చు. తులసి ఆకులు శరీరంలోని అదనపు యూరిక్ యాసిడ్‌ను తొలగించడంలో సహాయపడతాయి. అలాగే పచ్చి అల్లం ముక్కలను నీటిలో బాగా మరిగించి, వడగట్టి తాగడం వల్ల శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను నియంత్రిస్తుంది. ఇది సహజంగా యూరిక్ యాసిడ్‌ను నియంత్రిస్తుంది. రాత్రి పడుకునేటప్పుడు ఒక గ్లాసు నీళ్లలో కొన్ని మెంతి గింజలను వేసి రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే లేచి ఖాళీ కడుపుతో ఆ నీటిని తాగితే రక్తంలో చక్కెర స్థాయిలే కాకుండా యూరిక్ యాసిడ్ కూడా తగ్గుతుంది. లేదంటే ఒక కప్పు నీటిలో బార్లీ వేసి ఐదు నిమిషాలు మరిగించాలి. తర్వాత వడకట్టి తాగాలి. ఇది శరీరంలో యూరిక్ యాసిడ్ మొత్తాన్ని నియంత్రిస్తుంది. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగితే చక్కని ఫలితాలు పొందొచ్చు.



## మహిళల వన్డే క్రికెట్ చరిత్రలో


### అతిపెద్ద విజయాన్ని సాధించిన టీమిండియా..!

వన్డే క్రికెట్ చరిత్రలో భారత మహిళా క్రికెట్ జట్టు అతిపెద్ద విజయాన్ని సాధించింది. ఐర్లాండ్‌తో జరిగిన మూడో వన్డేలో ఏకపక్షంగా జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 304 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి స్కోరు బోర్డులో 435 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా ఐర్లాండ్ జట్టు మొత్తం 131 పరుగులకే కుప్పకూలింది. బ్యాటింగ్‌కు దిగిన ప్రతీకా రావల్ 154 పరుగులు చేయగా, కెప్టెన్ స్మృతి మంధాన 135 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడింది. బౌలింగ్‌లో దీప్తి శర్మ మూడు వికెట్లు పడగొట్టింది. ఈ విజయంతో భారత జట్టు 3-0తో సిరీస్‌ని కైవసం చేసుకుంది. టీమ్ ఇండియా ఇచ్చిన 436 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఐర్లాండ్ జట్టు మొత్తం 131 పరుగులకే కుప్పకూలింది. ఐర్లాండ్ బ్యాట్స్‌మెన్లలో ఏడుగురు రెండంకెల స్కోరును కూడా దాటలేకపోయారు. ఇద్దరు బ్యాట్స్‌మెన్ ఖాతా తెరవలేకపోయారు. బౌలింగ్‌లో భారత్ తరఫున దీప్తి శర్మ 8.4 ఓవర్లలో 27 పరుగులిచ్చి 3 వికెట్లు తీయగా, తనూజ రెండు వికెట్లు తీశారు. ఈ విజయంతో భారత జట్టు ఐర్లాండ్‌ను ఓడించి 3-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టుకు ప్రతీకా రావల్, కెప్టెన్ స్మృతి మంధాన శుభారంభం అందించారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 233 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ప్రతీక 129 బంతులు ఎదుర్కొని 154 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడింది. కాగా.. మంధాన కేవలం 70 బంతుల్లోనే సెంచరీ సాధించింది. భారత కెప్టెన్ 80 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 135 పరుగులతో బలమైన ఇన్నింగ్స్ ఆడింది. అదే సమయంలో రిచా ఘోష్ కూడా బ్యాట్‌తో రాణించింది. 42 బంతుల్లో 59 పరుగులతో వేగవంతమైన ఇన్నింగ్స్ ఆడింది. ప్రతీక, మంధానల బ్యాటింగ్ కారణంగా భారత జట్టు వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక స్కోరు సాధించింది. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 435 పరుగులు చేసిన టీమిండియా స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. పురుషుల జట్టు 14 ఏళ్ల రికార్డును కూడా టీమిండియా మహిళలు బద్దలు కొట్టారు. 2011లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో పురుషుల జట్టు 5 వికెట్లు కోల్పోయి మొత్తం 418 పరుగులు చేసింది. వన్డేల్లో భారత జట్టు 400 పరుగుల మార్క్‌ను దాటడం ఇదే తొలిసారి.



# అలనాటి మేటి నటి శాంతకుమారి

తెలుగు చిత్ర పరిశ్రమ ఆప్యాయంగా 'అమ్మ' అని పిలుచుకునే నటి శాంతకుమారి అత్యంత పాత తరానికి, తొలి టాకీ చిత్రాల కాలానికి చెందిన సినీ నటి. తెలుగు సినిమా పరిశ్రమలో అలనాటి మేటి కథా నాయకులైన నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఎం.జి. రామచంద్రన్, శివాజీ గణేశన్ లతో పలు చిత్రాలలో నటించారు. 250 చిత్రాలలో విభిన్న పాత్రలు పోషించారు. తాను హీరోయిన్‌గా ప్రధాన పాత్రల్లో నటించిన సినిమాలనే మళ్లీ తీసినపుడు తల్లి పాత్రల్లో నటించిన అరుదైన రికార్డు శాంతకుమారి సొంతం. ఎన్‌టి రామారావు నిర్మించి, దర్శకత్వం వహించిన తల్లా పెళ్ళామా చిత్రంలో ఆమె అమ్మమ్మ పాత్ర పోషించారు. ఆమె పేరొందిన దర్శకుడు పి.పుల్లయ్య సతీమణి. 1936లో 'శశిరేఖా పరిణయం' సినిమాతో నటజీవితం ప్రారంభించి వందకు పైగా సినిమాల్లో నటించారు. శాంతకుమారి అసలు పేరు వెల్లాల సుబ్బమ్మ. సుబ్బమ్మ వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరు లో మే 17, 1920 సంవత్సరంలో జన్మించారు. తండ్రి వెల్లాల శ్రీనివాసరావుకు కళలు అంటే ఎంతో ఇష్టం. అందుకనే కూతురైన సుబ్బమ్మను మద్రాసులో ఉన్న ప్రొ.పి. సాంబమూర్తి వద్దకు కర్ణాటక సంగీతం, వయొలిన్ నేర్చుకోవటానికి దరఖాస్తు చేయించారు. డి.కె.పట్టమ్మాళ్... సుబ్బమ్మకు సహాధ్యాయిని. పదమూడేళ్ళ వయసులోనే సుబ్బమ్మ కర్ణాటక సంగీతంలో ఉత్తీర్ణురాలయ్యింది. పదిహేనేళ్ల వయసులో వయొలిన్ లో ఉత్తీర్ణురాలైనారు. తరువాత



గురువుతో కలసి దక్షిణ భారతదేశం అంతా ఎన్నో కచేరీలు చేశారు. పదహారేళ్ళ వయసులోనే విద్యోదయా స్కూలులో పిల్లలకు సంగీతం నేర్పించే వారు. పదహారేళ్ళ వయసులో ఆలిండియా రేడియో కళాకారిణి. ఆకాశవాణి కోసం సంగీత దర్శకుడు సాలూరు రాజేశ్వర రావుతో కలిసి పాడారు. సుబ్బమ్మ కచేరి చూసిన దర్శక – నిర్మాత పి.వి.దాసు (పినపాల వెంకట దాసు) మాయా బజార్/శశిరేఖ పరిణయం (1936) సినిమాలో శశిరేఖ పాత్రను ఇచ్చారు. కానీ సుబ్బమ్మ సినిమాలలో నటించటానికి ఆమె బామ్మ నిరాకరించడంతో, పి.వి.దాసు, అయన మేకప్ మన్ మంగయ్య ఒప్పించడానికి ఎంతో ప్రయత్నించారు. సుబ్బమ్మను శశిరేఖ వేషంలో చూసిన ఆమె బామ్మ చివరకు ఆమె సినిమాలో నటించడానికి ఒప్పుకొన్నారు. దాసు, సుబ్బమ్మ కొంచెం పాతగా ఉందని పేరును శాంతకుమారిగా మార్చారు. శాంతకుమారిగా మారిన నట – గాయక సంచలనం తరువాత సినిమా సారంగధర (1937)లో చిత్రాంగి అనే దుష్టపాత్రను ఎంతో ఉత్సాహ భరితంగా పోషించారు. చిత్ర దర్శకుడైన పి.పుల్లయ్యను ఇష్టపడి పెళ్ళి చేసుకొన్నారు. పెళ్ళి చేసుకొన్న తరువాతకూడ ఆమె నట జీవితం సాఫీగా కొన సాగింది. శాంతకుమారి పి.పుల్లయ్య దంపతులకు రాధ, పద్మ అనే ఇద్దరు కుమార్తెలు కలిగారు. పుల్లయ్య, శాంతకుమారి 1979 లో ముత్తైదువా అనే ఏకైక చిత్రంలో భార్య మరియు భర్తగా నటించారు.శాంత కుమారి సినిమా జీవితం ప్రారంభ దశలో అన్నీ పురాణాలు ఇతివృత్తంగా ఉన్న సినిమాలలోనే నటించారు. యశోదగా కూడా నటించిన ఆమె కృష్ణుని ముద్దుచేస్తూ "చిరు చిరు నగవులు చిందే తండ్రి" అనే మధురమైన పాటను అద్భుతంగా పాడారు. శాంతకుమారికి మెదటి సాంఘిక చిత్రం ధర్మపత్ని. ఈ చిత్రంలో భానుమతి, శాంత కుమారి, రాళ్ల బండి కుటుంబరావు, పెద్దాపురం రాజు, బేబీ లక్ష్మి, ఆరణి సత్యనారాయణ మొదలైన వారు నటించారు. హను మంత రావు అనే నటుడు హీరో పాత్ర ధారి. అందులో అక్కినేని నాగేశ్వరరావు పలువురు విద్యార్థులతో కలిసి, విద్యార్థిగా నటించారు. అక్కినేనికి శాంతకుమారికీ మధ్య ఎంతో ఆత్మీయమైన అనుబంధం ఉండేది. అక్కినేనిని ఆమె అప్యాయంగా చిన్న తమ్ముడిని పిలచినట్లు "అబ్బి" అనే వారు. మాయలోకం సినిమాలో అక్కినేనికి ప్రక్క కథానాయికగా నటించిన శాంతకుమారి, జయభేరి సినిమాలో వదినగా నటించారు, అర్ధాంగి సినిమాలోనైతే సవతి తల్లిగా నటించారు. ఎన్.టీ.ఆర్ కు కూడా తల్లా పెళ్ళామా సినిమాలో బామ్మగా నటించారు. తెలుగు సినీ పరిశ్రమలో అగ్రతారలైన ఎన్.టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, తమిళ సినీ ప్రముఖులు శివాజీ గణేశన్, జెమినీ గణేశన్ తదితరులకు చాలా చిత్రాల్లో శాంతకుమారి తల్లిగా నటించారు. పద్మశ్రీ పిక్చర్స్, రాగిణి పిక్చర్స్ పేరుతో సొంతంగా ఇరవైకి పైగా సినిమాలను నిర్మించారు. తాను హీరోయిన్‌గా ప్రధాన పాత్రల్లో నటించిన సినిమాలనే మళ్లీ తీసినపుడు తల్లి పాత్రల్లో నటించిన అరుదైన రికార్డు శాంతకుమారి సొంతం. తమ కుమార్తె పద్మ పేరు మీద పద్మశ్రీ పిక్చర్స్ పేరును వారి కొన్ని సినిమాలకు ఉపయోగించారు. జయభేరి (1959), శ్రీ వెంకటేశ్వర మహాత్యం (1960), మరియు ప్రేమించి చుడు (1965) వంటి చిత్రాలతో విజయం సాధించారు. శంకరు (1950), అర్ధంగి (1955), శ్రీ వెంకటేశ్వర మహాత్యం (1960), శాంతి నివాసం (1960), రాముడు భీముడు (1964) సహా తన భర్త నిర్మించిన చాలా సినిమాల్లో సంతకుమారి నటించారు. పద్మశ్రీ మరియు రాగిణి బ్యానర్‌లలో వారు 22 సినిమాలు చేశారు. ఆమె సుమారు 250 చిత్రాలలో నటించారు. కృష్ణ ప్రేమ, రేచుక్క, అర్ధంగి 'జయభేరి, ప్రేమ్‌నగర్' ఆమెకు పేరు తెచ్చిన సినిమాలు. సినిమాలలో నటించడం మానేసిన తరువాత ఆమె మంగళంపల్లి బాలమురళీకృష్ణ పాడే పాటలను వ్రాసి, స్వరపరిచే వారు. మాయాబజార్ లేదా శశిరేఖా పరిణయం (1936), సారంగధర (1937), రుక్మిణీ కల్యాణం (1937), భక్త జయదేవ (1938), శ్రీ వేంకటేశ్వర మహత్యం (1939), ధర్మపత్ని (1941), పార్వతీ కల్యాణం (1941), కృష్ణప్రేమ (1943) (రాధ పాత్ర), మాయా లోకం (1945), గుణసుందరి కథ (1949) (గుణసుందరి దేవి దుష్ట బుద్ధిగల అక్కగా), షావుకారు (1950), ధర్మదేవత (1952) (కాత్యాయిని పాత్ర), అర్ధాంగి (1955), సారంగధర (1957), జయభేరి (1959) (అన్నపూర్ణ పాత్ర), శ్రీ వెంకటేశ్వర మహత్యం (1960) (వకుళ పాత్ర), సిరి సంపదలు (1962), ప్రేమించి చూడు (1965), ప్రాణమిత్రులు (1967), బంగారు పిచ్చుక (1968), అక్కాచెల్లెలు (1970) (జడ్జి రామచంద్రరావు తల్లి), ప్రేమనగర్ (1971), కొడుకు కోడలు (1972), సోగ్గాడు (1975), అందరూ బాగుండాలి (1976) తదితర చిత్రాలలో నటించారు. 1999వ సంవత్సరానికి గాను ఆమె 'రఘుపతి వెంకయ్య అవార్డు'ను అందుకున్నారు. ఎన్‌టిఆర్ జయంతి సందర్భంగా సినీ కళాకారులకు ఇచ్చే 'కళా నీరాజన' పురస్కారాన్ని కూడా ఆమె పొందారు. తెలుగు వెండి తెర బామ్మ 86 సంవత్సరాల వయస్సులో, సుదీర్ఘ అనారోగ్యంతో జనవరి 17, 2006 న స్వగృహంలో మృతి చెందారు.

# యుఎస్ వ్యవస్థాపక పితామహుడు

స్వతంత్ర అమెరికా చరిత్రలో అత్యంత బహుముఖ ప్రతిభాశాలి, పేరెన్నికగల అమెరికా సంయుక్త రాష్ట్రాల "వ్యవస్థాపక పితామహుడు"గా బెంజమెన్ ఫ్రాంక్లిన్ ప్రపంచవ్యాప్త ఖ్యాతిని పొందారు. ఒక సాధారణ వ్యక్తి ఎలాంటి పై చదువులు చదవకుండానే అనేక రంగాల్లో తన ప్రతిభను ప్రదర్శించారు. కవి, రచయిత, పబ్లిషర్, ప్రింటర్, రాజకీయ తత్వవేత్త, సామాజిక చైతన్యశీలి, దౌత్యవేత్త, శాస్త్రవేత్త, సంగీత విద్వాంసుడు, మ్యాప్‌మేకర్, ఆవిష్కర్త, రాజకీయవేత్త, పోస్ట్‌మ్యాన్ అయిన బెంజమెన్ ఫ్రాంక్లిన్ అమెరికా చరిత్రలో చెరగని ముద్ర వేశారు. 1776లో బ్రిటన్ వలసపాలనలో ఉన్న 'అమెరికా స్వాతంత్ర్య ప్రకటన' రచనా కమిటీ ఐదుగురిలో ఒక సభ్యుడిగానే కాకుండా మరో నాలుగు ముఖ్యమైన పత్రాలపై సంతకం చేసిన ఘనుడు బెంజమెన్ ఫ్రాంక్లిన్. 17 జనవరి 1706న ఒక సాధారణ సబ్బులు–కొవ్వత్తులు తయారు చేసే కుటుంబంలో జోసియ్య ఫ్రాంక్లిన్–అభిషా ఫోల్గర్ దంపతులకు పదవ సంతానంగా జన్మించారు. తన 10వ ఏటనే బడికి వెళ్ళడం మానేసి తండ్రికి సహాయకుడిగా సబ్బులు, కొవ్వత్తుల తయారీలో చేయూతను ఇచ్చారు. అలాంటి ఒక అతి చిన్న స్థాయి నుంచి స్వయంకృషితో ఎదిగి అమెరికాలో ఎవరూ సాధించలేని అసాధారణ ఉన్నత స్థాయికి చేరి అందరికీ ఆదర్శంగా నిలిచారు. స్వతంత్ర యూఎస్ ఉనికికి, మనుగడకు గట్టి పునాదులు బెంజమెన్ ఫ్రాంక్లిన్ పుట్టిన రోజు 17 జనవరిన " బెంజమెన్ ఫ్రాంక్లిన్ దినోత్సవం"గా ప్రతి ఏట నిర్వహించడం సముచితంగా ఉన్నది. వైజ్ఞానిక శాస్త్ర రంగంలో 'లైటెనింగ్ రాడ్', 'బైఫోకల్ కళ్లఅద్దాలు', 'ఫ్రాంక్లిన్ స్టౌవ్' లాంటి పలు ఉపకరణాలను కనుకొన్నారు. నేటి ఎలక్ట్రానిక్ రంగం మనం నిత్యం వాడుతున్న పదాలు 'బ్యాటరీ', 'చార్జ్', 'కండక్టర్', 'ఎలక్ట్రిఫై' లాంటి ప్రధాన పదాలను ప్రవేశ పెట్టిన ఘనత బెంజమెన్ ఫ్రాంక్లిన్‌ది మాత్రమే. ఇవే కాకుండా 'స్విమ్ ఫిన్స్', 'ఫ్లెగ్జిబుల్ కాతెటర్', 'గ్లాస్ అర్మోనికా', 'లాంగ్ ఆర్మ్', '24–గంటల గడియారం' లాంటి పలు పరికరాలను ఆవిష్కరించారు. 'అమెరికన్ ఫిలాసాఫికల్ సొసైటీ' స్థాపకుడిగా చరిత్రలో నిలిచారు. విద్యారంగంలో 'లైబ్రరీ కంపెనీ ఆఫ్ ఫిలడెల్ఫియా'తో పాటు 'ఫిలడెల్ఫియా యూనివర్సిటీ' స్థాపనకు ప్రేరణగా నిలిచిన ఫ్రాంక్లిన్ సామాజికశాస్త్ర రంగంలో 'ఫిలడెల్ఫియా ప్రతినిధి'గా సేవలు అందించి, ఫ్రాన్స్‌కు తొలి అమెరికా రాయబారిగా అనుభవం గడించారు. అమెరికా తొలి 'పోస్ట్‌మ్యాన్ జనరల్'గా, మరణానంతరం తొలి పోస్టల్ స్టాంప్‌పై బెంజమెన్ ఫ్రాంక్లిన్ ఫోటో ముద్రించడం జరిగింది. పలు పుస్తకాల రచయితగా నేటికీ తన రచనలతో మార్గనిర్దేశనం చేస్తున్న బెంజమెన్ ఫ్రాంక్లిన్ నేటి అభివృద్ధి చెందిన అమెరికాకు గట్టి పునాదులు వేశారు. సాంప్రదాయ విద్యాభ్యాసం చేయకుండానే ఒక వ్యక్తి ఇన్ని రంగాల్లో ప్రపంచ ప్రఖ్యాత స్థాయి వ్యక్తిగా ఎదగడం నమ్మశక్యంగా ఉండదు. తన 84వ ఏట 17 ఏప్రిల్ 1790న తుది శ్వాస విడిచిన బెంజమెన్ ఫ్రాంక్లిన్ జీవితం ప్రపంచ మానవాళికి, ముఖ్యంగా విశ్వ యువతకు నిత్య ప్రేరణగా నిలుస్తున్నది. బెంజమెన్ ఫ్రాంక్లిన్ సూచనలతో పలు నగరాలు, విద్యాలయాలు, యూనివర్సిటీలు, దేశాలు, కార్పొరేషన్లకు పేర్లను ఖరారు చేయడం జరిగింది. స్వతంత అమెరికా వ్యవస్థాపక పితామహుడు బెంజమెన్ ఫ్రాంక్లిన్ జీవితం మనందరికీ దారి దీపం కావాలని కోరుకుందాం, వారి జీవితం నుంచి ప్రేరణను పొందుదాం.

# కాకలుతీరిన కమ్యూనిస్టు యోధుడు


భారత రాజకీయ రంగంలో అగ్రశేణి నాయకుల్లో ఒకరైన జ్యోతిబసు భారత స్వాతంత్ర్యోద్యమంలో, ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. ఆయన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సి స్టు) తొలితరం నాయకులు, మొదటి పోలిట్ బ్యూరో సభ్యులు. 23 సంవత్సరాలు వరసగా ఒకే రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా పనిచేసిన సుదీర్ఘ పాలనా అనుభవ శాలి. ప్రధాని కావడానికి అవకాశం వచ్చినా, పార్టీ నిర్ణయానికి కట్టుబడి పార్టీ ఆదేశానుసారం దూరంగా నిలిచి క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన నిబద్ధత కలిగిన ఆదర్శ నేత ఆయన. సీపీఎం కురువృద్ధుడు జ్యోతిబసు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి 23 సంవత్సరాల పాటు విరామం లేకుండా ముఖ్యమంత్రిగా సేవలం దించి చరిత్ర సృష్టించారు. పశ్చిమ బెంగాల్‌లో రైతాంగ కార్మికులను సమీకరించి రైతాంగ ఉద్యమాల్లో, పీడిత ప్రజల ఉద్యమాల్లో జ్యోతి బసుది పాత్ర మరువ లేనిది. దేశంలో



గ్రామ పంచాయతీ వ్యవస్థ ను బలోపేతం చేసి భూ సంస్కర ణలు అమలు చేసి కౌలుదారు లకు, కార్మికులకు రక్షణ కల్పించిన రాష్ట్ర ప్రభుత్వంగా బెంగాల్‌ను తీర్చిదిద్దిన పాలనా సంస్కరణ వాది జ్యోతిబసు. 1914 జూలై 8న కోల్‌కత్తాలో బెంగాలీ మధ్యతరగతి కుటుంబం లో జ్యోతి బసు...నిశికాంత్ బసు, హేమలతా బసు దంపతులకు జన్మించారు. స్థానికంగా కలకత్తా (నేటి కోల్‌కత) లోనే జ్యోతి విద్యా భ్యాసం చేశారు. ప్రెసిడెన్సీ కళా శాలలో బసు తన డిగ్రీ పూర్తి చేశారు. ఉన్నత చదువుల కోసం 1935 లో ఇంగ్లాండు వెళ్ళారు. ఇంగ్లాండులో న్యాయ శాస్త్రంలో విద్యనభ్యసించే సమయంలో గ్రేట్ బ్రిటన్ కమ్యూ నిస్టు పార్టీ వైపు ఆకర్షితులై, రాజకీయాలపై ఆసక్తి పెంచు కున్నారు. 1938లో జవ హర్ లాల్ నెహ్రూ లండన్ పర్యటన సమయంలో సదస్సు నిర్వహణ బాధ్యతను జ్యోతి బసు తీసు కున్నారు సుభాష్ చంద్రబోస్ పర్యటన సమయంలో కూడా జ్యోతి బసు ఏర్పాట్లు చేసారు. 1940లో న్యాయశాస్త్ర విద్య పూర్తి చేసుకొని మిడిల్ టెంపుల్ వద్ద బారిస్టర్‌గా అర్హత సాధించి, అదే సంవత్సరంలో భారత దేశానికి తిరిగి వచ్చారు. 1944లో ట్రేడ్ యూనియన్ ఉద్యమాలలో పాలు పంచుకొని ఆ తరువాత యూని యన్ ప్రధాన కార్యదర్శి అయ్యారు. 1946లో తొలిసారిగా బెంగాల్ శాసనసభకు ఎన్నికయ్యారు. బి.సి. రాయ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమ యంలో శాసనసభలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. 1967లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపో వడంతో అజయ్ ముఖోపాధ్యాయ నేతృత్వంలోని ప్రభుత్వంలో 1967 నుండి 1969 వరకు పశ్చిమ బెంగా ల్ ఉప ముఖ్య మంత్రిగా వ్యవహ రించారు. 1972 లో రాష్ట్రంలో మళ్ళీ కాంగ్రెస్ గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయగా, జ్యోతి బసు కూడా తన శాసనసభ స్థానంలో ఓటమి పాలైనారు. తర్వాత 1977 జూన్ 21 నుండి 2000 నవంబరు 6 వరకు నిరాటంకంగా జ్యోతి బసు వరుసగా 5 సార్లు ముఖ్య మంత్రిగా పని చేశారు. తద్వారా దేశంలో ఒక రాష్ట్రానికి అత్యధిక కాలం పాటు ముఖ్య మంత్రిగా కొనసాగిన రికార్డును కూడా జ్యోతి బసు నెల కొల్పారు. సి.పి.ఐ (ఎం) పోలిట్ బ్యూరో నిర్ణయం వల్ల 1996లో దేశ ప్రధానమంత్రి అయ్యే అవకాశాన్ని వదులు కున్నారు. 2000లో ముఖ్య మంత్రి పదవి నుండి వైదొలిగిన జ్యోతి బసు జనవరి 17, 2010న 96 సంవత్సరాల వయస్సులో మరణించారు.

# సినీపరిశ్రమ ప్రజ్ఞాశాలి ఎల్‌వి ప్రసాద్

భారతీయ సినిమాకి నడకలు నేర్పిన సినీపరిశ్రమ ప్రజ్ఞాశాలి, తెలుగు సినిమాకు క్లాసిక్ అనదగ్గ సినిమాలు అందించిన దర్శకుడు ఆయన. సినీనిర్మాతగా, దర్శకుడుగా, నటుడుగా సినీ నిఘంటువులో తనకంటూ కొన్ని పేజిలు సృష్టించుకున్న ఉద్దండుడు. మొట్టమొదటి హిందీ టాకీ చిత్రం 'ఆలం అరా'తో పాటు తమిళ 'కాళిదాస్', తెలుగులో 'భక్త ప్రహ్లద' వంటి మూడు భాషల్లో తెరకెక్కిన తొలి టాకీ సినిమాల్లో నటించిన ఘనత ఎల్ .వి ప్రసాద్ సొంతం. దర్శకుడిగా 1949లో వచ్చిన 'మన దేశం' సినిమాతో ఎన్టీఆర్‌ను, ఆయ నతో పాటు షావుకారు జానకి, సావిత్రి లాంటి గొప్ప నటులను వెండి తెరకు పరిచయం చేసిన ఘనత వహించిన గొప్ప వ్యక్తి ఆయన. ఇంతకీ ఆయన ఎవరో తెలుసా!? భారతీయ సినీ రంగానికి ఎనలేని సేవలందించి నందుకు గాను దాదా సాహేబ్ ఫాల్కే అవార్డును అందు కున్న ఎల్.వి.ప్రసాద్.ఎల్.వి.ప్రసాద్ గా ప్రసిద్ధి చెందిన అక్కినేని లక్ష్మీవరప్రసాద రావు తెలుగు సినీనిర్మాత, దర్శకుడు, నటుడు. ఎల్.వి. ప్రసాద్ చలన చిత్రరంగానికి ఎనలేని సేవ చేశారు. హిందీ, తమిళ, తెలుగు భాషలలో తొలి టాకీ చిత్రాలయిన ఆలం ఆరా, కాళిదాస్ మరియూ భక్త ప్రహ్లాద మూడింటిలోనూ ఆయన నటించారు. తెలుగు వారిలో ఆయన ఒక్కరే ఈ ఘనత సాధిం చారు. హిందీ, తమిళ, తెలుగు, కన్నడ వంటి పలు భారతీయ భాషలలో 50 చిత్రాల వరకు ఆయన దర్శకత్వం వహించటం గానీ, నిర్మించటంగానీ, నటించటం గానీ చేసారు. ఎల్.వి.ప్రసాద్ దర్శకత్వంలో పల్నాటి



యుద్ధం',' ద్రోహి','సంసారం', 'మిస్సమ్మ', 'అప్పు చేసి పప్పు కూడు' తదితర ఆణి ముత్యాల లాంటి సినిమాలు అందించారు.ఆయన జనవరి 17,1908 లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఏలూరు తాలూకాలోని సోమవరప్పాడు గ్రామంలో అక్కినేని శ్రీరాములు, బసవమ్మ దంపతుల రెండవ సంతానముగా జన్మించారు. రైతు కుటుంబంలో పుట్టిన ప్రసాద్ గారా బంగా పెరిగారు. చురుకైన వారే అయినా చదువులో ఎప్పుడూ శ్రద్ధ చూపలేదు. ఉరూరా తిరిగే నాటకా ల కంపెనీలు, డాన్సు ట్రూపుల డప్పుల చప్పుల్లు ప్రసాద్ ను ఆకర్షించేవి. పాత అరిగి పోయిన సినిమా రీళ్ళను ప్రదర్శించే గుడా రపు ప్రదర్శన శాలల్లో ప్రసాద్ తర చూ వాటిని ఆసక్తిగా చూసేవారు. స్థానిక నాటకాల్లో తరచుగా చిన్న చిన్న వేషాలు వేసేవాతు. ఇదే ఆసక్తి పెద్దయ్యాక కదిలే బొమ్మలు, నటన పై ఆసక్తిని పెంచి సినిమా రంగంలో ప్రవేశించ డానికి పునాదులు వేసింది. 1908 జనవరి 17న జన్మించిన ఎల్.వి.ప్రసాద్ వివాహం సౌందర్య మనోహరమ్మతో జరిగింది. ఒకరోజు ఆయన సినిమాల్లో నటించాలనే కోరికతో జేబులో 100రూ.లతో ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి ముంబయికి వెళ్లిన ఆయనకు ఎంతో కష్టపడగా చివరికి "ఆలం అరా" చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. ఆ చిత్రందేశంలోనే తొలి టాకీ సినిమా. అందులో ఎల్.వి. ప్రసాద్ ఓ పాత్ర చేశారు. ఈ చిత్రంలో నటించినందుకు గాను ఎల్.వి.ప్రసాద్‌కు నెలకు 30 రూపాయలను అంద జేశారు. ముంబై వీనస్ ఫిల్మ్ కంపెనీలో చిన్నచిన్న పనులు చేసే సహాయ కుడుగా జీవితాన్ని ప్రారంభించిన ప్రసాద్, శబ్ద చిత్రం "స్టార్ ఆఫ్ ది ఈస్ట్"లో చిన్న పాత్ర పోషించారు. ఆ తర్వాత హెచ్.ఎం.రెడ్డి దర్శ కత్వంలో రూపుదిద్దుకున్న తమిళ చిత్రం కాళిదాస, తెలుగు చిత్రం భక్త ప్రహ్లాదలో ఆయన నటించారు. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగిన ఎల్.వి.ప్రసాద్ 1950లో విడుదలైన విజయ పిక్చర్స్ వారి "షావుకారు" సినిమాకు "దర్శకత్వం" వహించి పేరు తెచ్చుకున్నారు. ఎన్టీ రామా రావు, జానకి నటిచిన ఈ చిత్రం ఘన విజయం సాధించింది. ప్రసాద్ ప్రొడక్షన్‌ను నెలకొల్పిన ఎల్.వి. ప్రసాద్ హిందీలో మిలన్, ఖిలోనా, ససురాల్, ఏక్ దూజే కె లియే వంటి సూపర్ హిట్ చిత్రాలను నిర్మించి ఎంతో పాపులారిటీ సంపాదించారు. 1931లో ఆలం ఆరా – మొదటి హిందీ టాకీ సినిమా, 1931లో కాళిదాస్ – మొదటి తమిళ టాకీ సినిమా, 1931లో భక్తప్రహ్లాద – మొదటి తెలుగు టాకీ సినిమా, 1933 లో సీతా స్వయంవర్ (హిందీ), 1940లో బోండాం పెళ్ళి (తెలుగు), 1940లో చదువుకున్న భార్య, 1982లో రాజా పార్వాయి (తమిళం), చిత్రాలలో ఆయన నటించారు. మిస్సమ్మ (1955), గృహ ప్రవేశం (1947), పల్నాటి యుద్ధం (1947), ద్రోహి (1948), మన దేశం (1949), సంసారం (1950), షావు కారు (1950) చిత్రాలకు దర్శకత్వం వహించారు. జూన్ 22 1994లో ఈ లోకాన్ని వీడి వెళ్లినా, తన చిత్రాలతో ప్రేక్షకుల మదిలో కొలువై ఉన్నారు. వరల్డ్‌లోనే బెస్ట్ ఐ హాస్పిటల్‌గా ఎంతో పేరు తెచ్చుకున్న ఆయన నెలకొల్పిన 'ప్రసాద్ ఐ ఇన్ స్టిట్యూట్' దేశంలోనే అత్యున్నత నేత్ర చికిత్సాలయంగా పేరొందింది. ఆయన వారసులు దేశంలోనే అతి పెద్ద ఐమాక్స్ థియేటర్‌ను భాగ్య నగరంలో నిలిపారు. ఎల్వీ ప్రసాదు స్మారకార్థం భారత తపాలా శాఖ 2006 సెప్టెంబరు 5న ప్రత్యేక తపాలా బిళ్ళను విడుదల చేసింది.